
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 17-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రాష్ట్రంలో పేదోడి ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం

- 16లక్షల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రభుత్వానిదే
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ చారిత్రకం
- ప్రభుత్వ పనితనానికి నిదర్శనమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం
- అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు -రూ. 3.60 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు




**ఇల్లందు, నవంబర్ 16,(క్రైమ్ మిర్రర్):**

రాష్ట్రంలో పేదోడి ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలో రూ. 3. 60 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 10 ఏళ్లలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖాలాలు లేవని, ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 16 లక్షల రేషన్ కార్డులతో 18 లక్షల కార్డులలో పేర్లు ఎక్కించిన ఘనత ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ చారిత్రాత్మకమని తెలిపారు. ప్రభుత్వ పనితనానికి నిదర్శనమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని, ఇల్లందు అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అందులో భాగంగానే అధికంగా నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో

మిగతా 2లో

## మేడారం జాతర అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

- మేడారంలో మంత్రి సీతక్క
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన రాష్ట్ర మంత్రి సీతక్క..
- మేడారం జాతర అభివృద్ధి పనులలో భాగంగా జంపన్నవాగు , చిలకగుట్ట , పరిసర ప్రాంతాలను పరిశీలించారు.....
- మేడారం జాతర వరకు పనులు పూర్తి చేస్తాం......
- సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించిన రాష్ట్ర మంత్రి సీతక్క

2లో

## సుక్మా లో ఎన్ కౌంటర్

- ముగ్గురు మావోయిస్టుల మృతి
- మృతి చెందిన మావోయిస్టులపై 15 లక్షల రివార్డ్
- ఆయుధాలు, పేలుడు పదార్థాలు, కరపత్రాలు స్వాధీనం



2లో

# సుక్మా లో ఎన్ కౌంటర్

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలోని తుమల్‌పాడ్ అడవి కొండ ప్రాంతంలో శనివారం డిఆర్‌జి మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులులో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు . మృతి చెందిన నక్సలైట్లలో అమరవీరుడు అదనపు పోలీసు సూపరిండెంట్ శ్రీ అకాన్ష్ రావు గిరిపుంజేను చంపడానికి కుట్రపన్నిన ఐ ఈ డి పేలుడు ప్రధాన సూత్రధారి జన్మిలిటియా కమాండర్ స్నిపర్ స్పెషలిస్ట్ మద్వి దేవా కూడా ఉన్నారు. ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను కూడా సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. బెజ్జి చింతగుఫా పోలీస్ స్టేషన్ల సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల ఉనికిపై సమాచారం అందడంతో నవంబర్ 16వ తేదీ ఉదయం డిఆర్‌జి బృందాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయని పోలీస్ సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ సోదాల సమయంలో, మావోయిస్టులు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు దీనితో రోజంతా అడపాదడపా కాల్పులు జరిగాయి. మరణించిన మావోయిస్టులను గుర్తించారు వారి వివరాలు మాదవి దేవా %-% జనమిలిషియా కమాండర్, స్నిపర్ స్పెషలిస్ట్, కొంటా ఏరియా కమిటీ సభ్యుడు అతనిపై 5 లక్షలు రివార్డ్ ఉన్నది .పోడియం గంగి - సి యెన్ ఏం కమాండర్, కొంట ఏరియా కమిటీ5 లక్షలు రివార్డ్ ,సోడి గంగి - కిస్టారం ఏరియా కమిటీ సభ్యుడు 5 లక్షలు రివార్డ్ కలిగి ఉన్నారు . స్వాధీనం చేసుకున్న ఆయుధాలను ఎన్‌కౌంటర్ స్థలం నుండి డి ఆర్ జి జవాన్లు 303 రైఫిల్స్, బి జి ఎల్ లాంచర్లు, మందుగుండు సామగ్రి , మావోయిస్టుల కరపత్రాలు ,ఇతర నక్సలైట్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భగా బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పట్టలింగం మాట్లాడుతూ బస్తర్‌లో మావోయిస్టులు చివరి దశకు చేరుకున్నారని అన్నారు. హింసకు పాల్పడుతున్న మావోయిస్టులు వేగంగా బలహీనపడుతున్నారని, ప్రభుత్వ పునరావాస విధానం వారికి మిగిలి ఉన్న ఏకైక ఎంపిక అని అన్నారు. 2025 నాటికి బస్తర్ రేంజ్‌లో సెంట్రల్ కమిటీ, డికెఎస్‌జెడ్‌సి, పిఎల్‌జిఎతో సంబంధం ఉన్న మొత్తం 233 మంది మావోయిస్టులు మృతిచెందారు అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో శోధన కొనసాగుతోంది అని ఎన్‌కౌంటర్ తర్వాత, డి ఆర్ జి , బస్తర్ ఫైటర్స్, సి ఆర్ పీ ఎఫ్ ఇతర భద్రతా దళాలు ఆ ప్రాంతంలో విస్తృతంగా శోధన నిర్వహిస్తున్నాయి అని అన్నారు .



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఖసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన శికిలమెట్ల బిక్షపతి-ప్రశాంతి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమనికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో వీరమల్ల ఓంకార్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, శికిల మెట్ల యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదోడి ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం




నిరంతరం పేదవాడి కష్టాల్లో పాలు పంచుకుంతున్నట్లు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం పేదవాడికి ఆత్మ గౌరవంగా చూసే ఒక చిన్న ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం కూడా లేకపోతే, ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేసి, ప్రతి నియోజకవర్గానికి 3500 తగ్గకుండా కేటాయించి రూ. 22500 కోట్లతో పనులు చెప్పడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలకు 4 దశల్లో బిల్లులను రూ.ఐదు లక్షల రూపాయలను ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదోడికి సన్నబియ్యం ఇవ్వాలని జ్ఞానం కూడా గత ప్రభుత్వానికి లేదని, తమ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీని రూ. 9వేల కొట్లను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఐటీడీఏ పిఓ రాహుల్ ఎస్పీ రోహిత్ రాజు, ఆర్డీఓ మధు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అనసూయ, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, మండల రాము నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఐకెపి, పిఏ సిఎస్ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. అదివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ఏలాంటి తరుగులు లేకుండా కొనుగోలు చేసి రైతుల ధాన్యానికి బిల్లులు అలాగే బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికాడికి వచ్చిన సమయంలో తుపాన్ తో రైతులు చాలా నష్టపోయారని చెప్పారు. తుఫానతో నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతును రాజును చేస్తామని మాటలు చెప్పడం కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులకు నిధులు కేటాయించి ఆదుకోవాలని పేర్కొన్నారు 2014లో ఎన్నికల సందర్భంగా బిజెపి ఇచ్చిన హామీ మేరకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సబ్సిడీ ద్వారా రైతులకు ఎరువులు క్రిమిసంహారక మందులు సప్లై చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి , మండల కమిటి సభ్యులు తొట్ల లింగయ్య బొజ్జ శ్రీను బతుల జనార్దన్ కూసు సైదులు గాజులు జానయ్య సామ సురేందర్ రెడ్డి అనంతుల రాఘవులు పాల్గొన్నారు.



# మేడారం జాతర అభివృద్ధి పనులలో వేగం పెంచాలి.

**కొత్తగూడ** ఆదివారం రోజున తాడ్వాయి మండలం , మేడారంలో రాబోయే మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జంపన్నవాగు , చీలకగుట్ట , స్నాన ఘట్టాలను , మేడారం గుడి ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర , అధికారులతో కలిసి పరిశీలించారు..జంపన్న వాగు వద్ద భక్తులు ఇబ్బంది లేకుండా మెట్ల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని,జంపన్న వంతెన పైన జాలి ఏర్పాటు చేసి ఉంచాలని అధికారులకు చెప్పారు సమ్మక్క, సారలమ్మ గద్దెల చుట్టూ నూతనంగా నిర్మించబోయే ప్రహరీ గోడ నిర్మాణాన్ని మంత్రి సీతక్క కొబ్బరి కాయ కొట్టి ప్రారంబించారు పనులు పూర్తి చేసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి జాతరకు నూతన నిర్మాణాన్ని భక్తుల దర్శనానికి అందించాలని అన్నారు అనంతరం బయ్యాక్కపేటలోని సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకుని అక్కడ కూడా అభివృద్ధి పనుల చేపడతామని చెప్పి అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చుపటల్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మండల సీనియర్ నాయకులు తాన్లాల శ్రీను, మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధబోయిన రానా రమేష్, మండల నాయకులు ఎనాగాంధుల బాపు రెడ్డి, మహిళా నాయకురాలు గొంది సరిత, ఆర్-బి అధికారులు, స్థానిక ఎమ్మార్వో, అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతు మెడకు దళారీ ఉచ్చు!



**హైదరాబాద్, నవంబర్ 16(క్రైమ్ మిర్రర్):** మద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం కొనుగోలు చేయని మార్కెట్లు – దిక్కుతోచని స్థితిలో రైతులు

**రికార్డు స్థాయి సాగు - నష్టాల్లో రైతులు**

తెలుగు రాష్ట్రాల్లో ఈ సారి మొక్కజొన్న సాగు భారీగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 6.8 లక్షల ఎకరాలు, తెలంగాణలో 8.2 లక్షల ఎకరాలు మొత్తం 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయింది దిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో ఉన్నాయి ఈ సారి లాభాలు తప్పకుండా వస్తాయి అని ఆశించిన రైతుకు ప్రస్తుత పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి..



**మద్దతు ధరకు - మార్కెట్ ధరకు మధ్య భారీ వ్యత్యాసం**

రైతు ఆశించినది క్వింటాలుకు ?2,400గా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కానీ, వివిధ కారణాలతో మార్కెట్లో రైతుకు ఇస్తున్న ధర ?1,850 %- ?%2,050 మాత్రమే. ఇది కేవలం సాధారణ ధర వ్యత్యాసం కాదుక్వింటాకు ?350 నుంచి ?550 వరకు నష్టం. దీనిని 14 లక్షల ఎకరాల సాగుకు లెక్కిస్తే... వేల కోట్ల రూపాయలు నష్టాన్ని మిగిలిస్తున్నాయి..

**దళారులకు వరంగా మారిన కొనుగోలు కేంద్రాల కొరత**

ప్రభుత్వం మద్దతు ధరని ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ, పంట కొనుగోలు కేంద్రాలు మాత్రం ప్రారంభం కాలేదు. గిట్టుబాటు ధర దొరకకపోయినా, రైతు పంటను నిల్వ చేసుకొనే సౌకర్యం లేదు. మరోవైపు, అకాల వర్షాలు, తుఫానుల ముప్పు. వర్షం పడితే తేమ శాతం పెరిగి పంట నాణ్యత మరింత దెబ్బతింటుంది. ఈ బలహీన పరిస్థితులనే దళారులు తమ ఆయుధాలుగా మలచుకుంటున్నారు, రైతులను భయభ్రాంతులకు గురిచేసి తక్కువ ధరలకే కొనుగోలు చేస్తున్నారు ఇది రైతుకు తీరని నష్టాన్ని మిగిలిస్తుంది..

**తేమ శాతం - రైతుకు శాపంగా మారిన నిబంధన**

పంటలో 14% తేమ అనే నిబంధన రైతుకు శాపంగా మారింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఈ తేమ శాతం సాధ్యం కాదని రైతులు మొత్తుకుంటున్నా, ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీలు, మార్కెట్ యార్డులు పంటను తిరస్కరిస్తున్నాయి. ఈ నిబంధనను అదునుగా చూసుకున్న వ్యాపారులు రోజుకో ?50%-?%100 చొప్పున ధర తగ్గిస్తూ కొనుగోలు చేస్తున్నారు..

**పౌల్ట్రీ ఫీడ్ మిల్లుల ఒత్తిడి - ధరల నియంత్రణ వెనక కుట్ర?**

మొక్కజొన్న పంట పౌల్ట్రీ దాణాకు కీలకం. తెలంగాణ-ఆంధ్రలో తవున్న పెద్ద పెద్ద ఫీడ్ మిల్లులే ధరలను కృత్రిమంగా నియంత్రిస్తున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ధరలు పడిపోవడాన్ని అడ్డుకునే ప్రభుత్వ జోక్యం ఎక్కడా కనిపించకపోవడంతో, పెద్ద కంపెనీల ఒత్తిడి వెనక కుట్ర ఉందనే రైతుల్లో అనుమానాలు మరింత పెరిగాయి.

**మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం**

ధరలు పతనమవుతున్నాయి, దళారుల దోపిడీ పెరుగుతోంది, రైతు కన్నీరు పెడుతున్నాడు, అయినా, మార్కెటింగ్ శాఖ తరపున తనిఖీలు? పర్యవేక్షణ? దాడులు? ఏవీ ఎక్కడా లేవు. రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తున్నా, బాధ్యత గల ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం రైతుల ఆవేదనను మరింత రెట్టింపు చేస్తోంది.

**రైతులను వేధిస్తున్న ప్రశ్నలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు:**

మద్దతు ధర ప్రకటించిన తర్వాత కూడా ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటే ధరలు కృత్రిమంగా పడిపోయే అవకాశం ఉంటుందా?

- తేమ శాతం సమస్యలో రైతుకు ఎందుకు మినహాయింపు ఇవ్వడం లేదు?
- దళారుల దందాపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?
- పౌల్ట్రీ కంపెనీల ఒత్తిడిపై నియంత్రణ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

వంటి ప్రశ్నలు ప్రతీ మొక్కజొన్న రైతు మదిలో మెదులుతున్నాయి..ప్రభుత్వం వీటిపై వెంటనే దృష్టిసారించి తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వం తీసుకోవాల్సిన తక్షణ చర్యలు:**

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: వెంటనే యుద్ధప్రాతిపదికన ప్రతి మండలానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, పంట కొనుగోళ్లు మొదలు పెట్టాలి. తేమ శాతం సడలింపు: 14% నిబంధన రైతుకు అన్యాయం. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, 17% - 18% వరకూ అనుమతి తప్పనిసరి చేయాలి .. దళారుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి: కృత్రిమ ధరల పతనాన్ని నిరోధించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, దళారుల దందాపై ఉక్కుపాదం మోపాలి. కంపెనీల నియంత్రణ: మార్కెట్ ధరలలో పెద్ద కంపెనీల ఆధిపత్యాన్ని నివారించడానికి కఠిన నియంత్రణ వ్యవస్థ తీసుకురావాలి. రైతుకు న్యాయం మాటల్లో కాదు, మార్కెట్‌లో దక్కినప్పుడే అన్నదాతకు నిజమైన న్యాయం జరిగినట్టు. రైతే రాజు అని చెప్పడం సులువు కానీ వాస్తవ పరిస్థితుల్లో రైతుకు న్యాయం జరుగుతున్న సంఘటనలు చాలా తక్కువగా వుంటున్నాయి దీనికి కారణం కేవలం నిబంధనలు మాత్రమే కాదు ప్రభుత్వ వైఫల్యాలు కూడా. ఉత్పత్తి పెరిగిన సంవత్సరంలో కూడా రైతుకు నష్టాలు రావడం మార్కెట్ వైఫల్యం మాత్రమే కాదుబీ ఇది ప్రభుత్వ వైఫల్యం కూడా ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని కోరుకుందాం జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# లీగల్ సర్వీసెస్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలి



లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయితీ అవరణలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్,కానుగంటి శ్రీశైలంలు కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు ప్రజలకి సివిల్, క్రిమినల్,విద్య వైద్య, బాల బాలికలు, వృద్దులు, భూతగాదాలు, బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ, మహిళల రక్షణ, సంరక్షణ,మానవ హక్కుల లింగ వివక్ష వంటి ఉండకుండా అన్నింటిపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్న లీగల్ సర్వీసెస్ సేవలు వినియోగించుకావాలని తెలియజేశారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**లక్కారం చెరువులో90 వేల చేప పిల్లలు విడుదల**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్,నవంబర్ 16. క్రైమ్ మిర్రర్ :** చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లక్కారం చెరువులో స్థానిక నాయకులతో కలిసి మాత్స్య శాఖ పంపిణీ చేసిన 90వేల చాప పిల్లలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన చేతుల మీదుగా చెరువులోకి వదిలారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాత్స్య సహకార సంఘం నాయకుడు పాశం సంజయ్ బాబు, మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## బిసి జేఏసి ఆధ్వర్యంలో కల్వకుర్తిలో రన్ ఫర్ సోషల్ జస్టిస్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర బిసి జేఏసి పిలుపు మేరకు ఆదివారం కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో శివాజీ చౌక్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసి నేతలు రిజర్వేషన్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం నాయకులను ఢిల్లీకి తీసుకొని వెళ్లి రాష్ట్రపతిని కలవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నేతలు ఆనంద్ కుమార్, సదానందం గౌడు, రాజేందర్ , రమేష్ బాబు, రమేష్ చారి ,బానుచందర్, తాళ్ళ సురేష్ గౌడు, దామోదర్ గౌడ్, కృష్ణయ్య, సుధాకర్, రాజు, సురేందర్ గౌడు, బాబిదేవ్, సతీష్, సంతు యాదవ్, దారమోని గణేష్, శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలు నిర్వహించడం అభినందనీయం

- ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అప్ప శివ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించిన 65 జంటల సామూహిక వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మిర్యాల రాజయ్య, ఉప్పు అంజనేయులు లు ముఖ్య అతిథులుగా పాల్గొని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో కలిసి వివాహాలు చేసుకున్న జంటలను ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు అప్ప శివ ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ.. ఇంత పెద్ద ఎత్తున సామూహిక వివాహాలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వీఆర్వో మిర్యాల రాజయ్య వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# బత్తుల విప్లవ కుమార్ గౌడ్ కు ఘన సన్మానం

**చౌటుప్పల్. నవంబర్ 16. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు,భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో ఇటీవల బోరు వేయించారు. అలాగే దేవాలయం ముందు షెడ్డుకు విరాళంగా ధనరూపేన సహకారం అందించినందుకు శ్రీ సత్య దేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ దేవాలయ కమిటీ సభ్యులచే ఆదివారం కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ కు శాలువా కప్పి మెమొంటో అందజేసి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మునుముందు కూడా ఆలయ అభివృద్ధికి తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో దేవాలయ అధ్యక్షులు నాగిల రామచంద్రం . ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి . కోశాధికారి ఎలుక రాజు నాగరాజు, ఉపాధ్యక్షులు ఉష్కా గుల శ్రీనివాస్ గౌడ్, తోర్పునూరి



నరసింహ గౌడ్, గట్టు పవన్,నక్కెరగంటి శ్రీశైలం, చెవగోని మహేష్ గౌడ్, ఉదరి యాదయ్య, జక్కర్తి శేఖర్, ఉదరి మారయ్య, దేవాలయ గౌరవ సలహాదారులుబత్తుల శ్రీశైలం గౌడ్, సలహాదారులు అన్నమోని గోవిందరాజు,ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ పి. సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ కపాస్ పేరుతో పత్తి రైతును కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుంది

- కేంద్ర ప్రభుత్వ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి రద్దు చేయించాలి
- ఎండి.జహంగీర్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని కిసాన్ కపాస్ పేరుతో పత్తి రైతును నిలువునా దోచుకునే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై సుంఖాన్ని 11 శాతానికి తగ్గించి దేశ పత్తి రైతులను తీవ్రంగా నష్టపరిచేందుకు కిసాన్ కపాస్ పేరుతో సీసీఐ కొనుగోలు కేంద్రం ద్వారా ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని నిబంధన విధించడం వల్ల దేశంలో 50 లక్షల మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ప్రభుత్వం సిసిఐ ద్వారా 1క్వింటా పత్తికి 8100 నిర్ణయించగా దళారీలు 5500 నుండి 6500 వరకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులను దళారీలకు పత్తిని అమ్మాలంటూ ప్రోత్సహించడం లాంటిదని దీంతో ప్రభుత్వము మరియు రైతులు లాభపడకుండా దళారులకు లాభాలను చేకూర్చే విధంగా ఉందన్నారు.ఇటీవల కాలంలో రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోతుంటే ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి వారిని మరింత అప్పుల్లోకి ముంచే విధంగా ఈ విధానం ఉందన్నారు కేంద్ర ప్రభుత్వ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి



రాష్ట్ర పత్తి రైతుల కు నష్టం జరగకుండా కేంద్రంపై వెంటనే ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేసి రాష్ట్ర రైతులు దళారీలకు పత్తిని అమ్ముకోని మోసపోకుండా అరికట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పులిగిల్ల నుండి కేర్చిపల్లి వరకు వెళ్లేందుకు గల బీటీ రోడ్డు అధ్వానంగా మారి ప్రజలను ఇబ్బందుల గురి చేస్తుందని వెంటనే బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు,గ్రామంలో పల్లె దవఖానకు నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,గణపతి రెడ్డి,మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,సిపిఎం శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు,సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, వరికుప్పల యాదయ్య,వేముల చంద్రయ్య,కొమ్మిడి సత్తిరెడ్డి, వేముల ఆనందం, వేముల అమరేందర్,వేముల ముత్తయ్య, బొడ్డు రాములు, కొమ్మిడి రఘునాథరెడ్డి, సందెల శ్రీకాంత్, వేముల జ్యోతి బాబు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ సోషల్ జస్టిస్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని వలిగొండ న్యూ బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు మార్నింగ్ వాకర్స్ తో మార్నింగ్ వాక్కు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్




నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం టౌన్ అధ్యక్షులు నానచర్ల రమేష్ బీసీ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పబ్బు సురేందర్ కాసుల వెంకటేశం పబ్బు వెంకటరమణ బత్తిని బిక్షపతి పబ్బు శివ మారగోని బాలయ్య కౌడి కృష్ణ మార్నింగ్ వాకర్స్ లో పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్ చలో ఖమ్మం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం ఎల్లంకి మహేష్ అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా,సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి పాల్గోని ప్రసంగించారు,భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ (100)వంద సంవత్సరంములు నిండి (101) నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భము డిసెంబర్ 26 న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు మన పార్టీ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ న అభర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది. ఆనాడు నిషేధం విధించింది కాన్పూర్ విరోట్ పెషధర్ కేసులు పెట్టి నాయకులను జైళ్ళులలో నిర్బంధించారు, అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచి ప్రజాసంఘాలను నిర్మించి దేశ విముక్తి కొరకు పోరాటం చేసింది తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి,నిజాంనుగద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి,3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత




కమ్యూనిస్టు పార్టీది గరీబ్ హటావో అని చెప్పి బ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది, ఈనెల 21 న నల్గొండకు వచ్చి బస్సు జాతాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి సహాయ కార్యదర్శి ఎలంక మహేష్ సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య పోలేపాక యాదయ్య వలిగొండ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్ బాలగోని సత్యనారాయణ నరిగే యాదయ్య కట్ల యాదగిరి బోడిగే సుదర్శన్ సుద్దాల సాయికుమార్ మేడి దేవేందర్ మారోజు నరసింహ చారి కోయగూరి రాములయ్య సలిగంజి కృష్ణ కుమార్ పోషణ పోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువల నిర్మాణం, నిర్వహణ లేక సరిగా లేక దోమల బెడదతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

**కొండమడుగు నర్సింహ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**భువనగిరి, నవంబర్ 16(క్రైమ్ మిర్రర్):** అనాజిపురం గ్రామంలో అన్ని వార్డులలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడం, నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో చెత్తాచెదారం పెరుకపోయి దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు. ఆదివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డులలో ఉన్న ప్రజలను కలిసి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ వార్డులో మురికి కాలువ ఉన్న దానిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం గడ్డిని తీసేయకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు పెద్ద ఎత్తున రోగాల బారిన బడి డెంగ్యూ లాంటి జ్వరాలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో మురికి కాలువలు, సిసి రోడ్లు, వీధిలైట్లు, ప్రజల తక్షణ మౌలిక సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించాలని, ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా గ్రామంలో ఎక్కడికక్కడ



పేరుకపోయినా చెత్తను, గడ్డిని తొలగించాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి జనగామ ఏదునూరి వెంకటేష్ , నాయకులు బొల్లెపల్లి స్వామి, గంగాదరి బాన్ ప్రకాష్ , ప్రజలు పిట్టల ప్రమీల, పిట్టల కమలమ్మ, పిట్టల భాగ్యమ్మ, భోగ భావాన్ని , ఏదునూరి వసంత, భోగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన

**ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామానికి చెందిన వీరమల్ల వెంకటేష్ వృత్తిరీత్యా కల్లుబండి నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు అతని ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ లో కాలు విరిగిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తక్షణమే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తమై బాధిత కుటుంబానికి ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ 30000/%-% ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ క్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సై లకు సన్మానం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో నందు ఆర్మీ అకాడమీ లో శిక్షణ పొంది ఎస్సైలుగా ఉద్యోగాలు సాధించిన వారిని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆదివారం తన నివాసంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగాలు సాధించిన అనంతరం ఉప్పల వెంకటేష్ ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఉప్పల వెంకటేశ్వరుని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు అకాడమీ చైర్మన్ నందు, మాజీ జెడ్పిటిసి నరసింహ, బుచ్చిబాబు నరేందర్, వంశీ తదితరులు ఉన్నారు.


# ముదిరాజులు సమాజ అభివృద్ధిలో ముందుండాలి.

**ముదిరాజు కులస్తులంతా ఐక్యతతో హక్కులను సాధించుకోవాలిబీ భాస్కర్**

**కోదాడ నవంబర్ 16 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ ముదిరాజులు సమాజ అభివృద్ధిలో ముందుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు బాషిపోయిన భాస్కరు అన్నారు ఆదివారం పట్టణంలోని రామిరెడ్డి పాలెం వద్ద మామిడి తోటలో ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అందుకు ముదిరాజు కులస్తులంతా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారించు కోవాలని తెలిపారు ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సమాజ అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని తెలిపారు ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని పట్టణములు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ముదిరాజులకు నూతన భవనాన్ని నిర్మించేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ముసి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబు ,చారుగుండ్ల సత్తయ్య, ముసి మట్టయ్య ,అల్లి వీరబాబు, కైలాస వెంకటేశ్వర్లు ,చిలక రమేష్ గుండ్లపల్లి వెంకయ్య టి రామయ్య, కె నాగార్జున్ ,కాకి సీతారాములు, నాయన మల్లయ్య ముదిరాజు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# అన్నదాన సంతర్పణను ప్రారంభించిన ఎమ్మెల్యే





**చౌటుప్పల్, నవంబర్ 16, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షపరులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద నైవేద్యాన్ని దేవుడికి సమర్పించారు. అనంతరం తన చేతుల మీదుగా అయ్యప్ప స్వామి మాలదారులకు, భక్తులకు అన్నదాన సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవాలయంలో అన్న ప్రసాద వితరణ దాతలుగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్ దంపతులు కుమార్తె భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బొబ్బిళ్ళ మురళి, గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, కాంగ్రెస్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, చింతల సాయిలు, అంతటి రాము గౌడ్, వెలగా రాజశేఖర్ రెడ్డి, గుండు మల్లయ్య గౌడ్, తిరుపతి రవీందర్, బాబా షరీఫ్, ఎస్కే జానిబాబు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పెద్ద గోనీ రమేష్ గౌడ్, చెనగోనిఅంజయ్య గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్, సోమవరపు సత్తయ్య, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుజ్జుల రవీందర్ రెడ్డి, బోడిగె బాలకృష్ణ గౌడ్, పస్తం గంగా రాములు, గుర్రం వెంకటేశం, తూర్పాటి శంకర్ గురుస్వామి, సుక్క సుదర్శన్ స్వామి, గుత్తికొండ సుధీర్, మోపర్తి దేగేశ్వరరావు, కిలారి వెంకటరమణ, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి, అయ్యప్ప దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న



**టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్**

**హస్తినాపురం, నవంబర్ 16(క్రైమ్ మిర్రర్):** హైదారాబాద్ లోని హస్తినాపురం విశ్వేశరయ్య ఇంజనీర్స్ కాలనీలో నాంపల్లి మండలం మాజీ ఎంపీపీ జడ్పీటీసీ సభ్యులు ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి నూతన గృహ నిర్మాణం చేసి ఆదివారం రోజున గృహ ప్రవేశం నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మహ్మద్ జమీల్, మహ్మద్ హమీద్ అన్సారీ, ఫరీద్, నయీం, ఈసుబ్, సాధక్, షబ్బీర్, అమర్, రేహాన్,జోయ, నమ్రు, మహీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం స్థానిక మున్సిపాలిటీ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ సమాజంలో 11 శాతం ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలు వీరికి పెన్షన్తో పాటు వారి యొక్క ఇబ్బందులను వారి యొక్క అవసరాలు గుర్తిస్తూ తిరిగి ఎంతో ప్రాముఖ్యత నివాసం ఉందని వీరి కోసం తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ని సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని ఈ యొక్క చట్టం ద్వారా ప్రజలు చైతన్యవంతమై తల్లిదండ్రుల యొక్క బాధ్యత వారి పిల్లలదేనని వారి పట్ల ప్రేమ అనురాగంతో మెలిగినప్పుడు సమాజంలో వీరి పట్ల సానుభూతితో మెలగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు పామనగుండ్ల హత్యాలు ముత్తిలింగం జిల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలో ఉన్నంత కాలం విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో రజకులకు అన్యాయమే మిన్నలాపురం జలంధర్

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలో చేర్చాలన్న ఏదునూరి వీరన్న
- బీహార్ లో ఎస్సీలుగా ఉన్న రజకులు ముగ్గురు ఎమ్మెల్యేలుగా గెలుపు
- జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పెనిమిల్లి వెంకటేష్

**జనగామ, నవంబర్ 16(క్రైమ్ మిర్రర్):** 78 సం.ల స్వతంత్ర భారత దేశంలో రజకుల బతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా విద్యా రంగంలో , ఉద్యోగ , ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో వెనుకబడే ఉండటం చాలా బాధాకరమని మిన్నలాపురం జలంధర్ ఆవేదనను వ్యక్తం చేశారు. జనగామ జిల్లా బచ్చన్నపేట్ మండలం రజక భవనంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ , బచ్చన్నపేట్ రజక సంఘం కులం పెద్ద మనిషి దేవరకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే దోబిలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం దేనికి సంకేతమే పాలక ప్రతిపక్ష నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నందున ముగ్గురు రజక నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం అందుకు నిదర్శనమని వారన్నారు. 78 సం.లుగా బీసీలో రజక కులస్తులు ఉండటం చేత ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోక పోవడమే కాక విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందలేదు కనీసం ఇప్పుడైనా ఎంపీలు ఎమ్మెల్యేలు లోక్ సభలో అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించే విధంగా చూడాలని కోరారు. జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్ ను ఎన్నుకొని వారికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ,జిల్లా కమిటీ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా ముఖ్యసలహాదారులు మడెల్వాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య, దేవరకొండ మల్లేష్,దేవరకొండ రమేష్,పెలివెల్లి భారత్, రాజు,పి.శ్రీను ,పి.బాను,కాసర్ల రాజు,దేగెరి బాల్ రాములు, పి.శ్రీనివాస్,పోచంపల్లి చంద్రం,డి.మహేష్,డి.కనకయ్య ,సాతెల్లి ప్రశాంత్, పోచంపల్లి నాగరాజు ,పి.శ్రీనివాస్, పి.నర్సయ్య,డి.క్రాంతి ,కాసర్ల రాములుపి.చంద్రం ,బి.వెంకటేష్ , పి. భాను చందర్,పి.కర్ణాకర్,డి.మల్లేష్,డి.శ్రీను ,కోలిపాక శ్రీకాంత్,కె.శ్రీనివాస్ ,పి.బాల్, మిన్నలాపురం కుమార్, నర్సి ,పి.చందు ,డి.బిక్షపతి ,కె.సాయి తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొండ్రెడ్డి పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. తుర్కలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, దారమోని గణేష్, ఐలా శేఖర్ గౌడ్, వీరపాకుల నాగరాజు, మట్టా కృష్ణయ్య, కొంగళ తిరుపతి, పరిశరాములు, నరసింహా, మల్లేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# నా రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేక కుట్రలు

- ఆ జీవితం తెరిచిన పుస్తకం లాంటిది
- నా ప్రతిష్టకు భంగం కలిగించిన వారిని వదలను
- అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి : కొలను శంకర్ రెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** నాకు సంబంధం లేని విషయంలో నాపై ఫిర్యాదు చేశారని ఈ విషయంలో వెయ్యి ఏనుగుల బలంతో పోరాడుతానని నా ప్రతిష్టకు భంగం కలిగించిన వారిని ఎట్టి పరిస్థితిలో వదలనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఈ విషయంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పరిధిలో భారతీయ జనతా పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ఈ 38 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజా సమస్యలు అధికార పార్టీ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ఆ ప్రజా సమస్యలపైనే కాకుండా అధికార పార్టీ వైఫల్యాలను కూడా మీడియా దృష్టికి తీసుకెళ్తున్నన కక్షతో నాపై అధికార పార్టీ కుట్రలు పన్నిందని అందులో భాగంగానే నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పిసిసి అధ్యక్షుడు యొక్క బావ అయినా ఏసీపీ కి ఎనిమిది నెలల క్రితం నాకు సంబంధం లేని దానిపై ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని ఫిర్యాదుల భాగంగా అక్కడి ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తనతో ఏమిస్తారు ఎంతిస్తారని రాయబారం చేశారని తెలుపుతూ, తనపై తప్పుడు కేసులు పెట్టడానికి కుట్రలు పన్నుతున్నారని అప్పుడు డిసిపి గా ఉన్న చింతమనేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా మీకు సంబంధం లేని విషయంపై కేసు ఎందుకు ఉంటుందని తెలిపారని అప్పటినుండి ఆరు మాసాల వరకు తన జోలికి ఎవరు రాలేదని ఎప్పుడైతే డిసిపి బదిలీ అయిన తర్వాత ఆగస్టు 5వ తేదీన తనపై కంప్లైంట్ తీసుకున్నట్టుగా పత్రిక ముఖంగా తెలిపారని తెలుపుతూ, పులివెందులకు చెందిన సూర్య ప్రకాష్ రావుకు చెందిన 200 గజాల స్థలం గండిపేట మండలంలోని పుప్పాలగూడ లో ఉందని తెలిసిన వ్యక్తి ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఈ స్థల విషయంలో చపిడి జగదీశ్వర్ రెడ్డి, సాలూరు కిరణ్ కుమార్ మధ్యవర్తులుగా ఉన్నారని జగదీశ్వర్ రెడ్డి ఆ స్థలానికి సంబంధించిన జిరాక్స్ పేపర్లు ఇవ్వడం జరిగిందని స్థలాన్ని చూసిన వెంటనే వారితో రేటు ఖాయం చేసుకొని భయానగా 25వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని జూలై 16న ఒరిజినల్ పేపర్స్ అడగగా మధ్యవర్తులు యజమానిని తీసుకువచ్చి ఒరిజినల్ డాక్యుమెంట్స్ శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి వద్ద తనఖగా ఉన్నాయని 15 లక్షలు ఇస్తే ఆ పేపర్ ఇస్తారని తెలపడంతో తన భాగస్వాములతో కలిపి శ్రావణ్ కుమార్ కు 15 లక్షలు ఇవ్వడం జరిగిందని వెంటనే ఈ యొక్క స్థలాన్ని ఆరు నెలల కాలపరిమితితో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని అనంతరం తన మిత్రుల ద్వారా ఈ యొక్క స్థలాన్ని అమ్ముతామంటూ మరో వ్యక్తులకు అగ్రిమెంట్ చేయడం జరిగిందని ఇది ప్రాసెస్ లో ఉండగానే స్థల యజమానులు తనకు తెలియకుండానే నేను ఎవరితోనైతే అగ్రిమెంట్ చేసుకున్నానో వారికి అమ్మడం జరిగిందని ఈ విషయంపై నేను వారిని సంప్రదిస్తే వారు అందుబాటులోకి రాలేదని కొన్న వ్యక్తిని కూడా ప్రశ్నించడం జరిగింది అని, అనంతరం ఆ యొక్క స్థలంలో నిర్మాణం జరిగి అమ్మడం కూడా జరిగిందని అనంతరం సూర్య ప్రకాష్ అనే వ్యక్తి చనిపోయినట్టు అతని భార్య కొడుకు మా యొక్క స్థలంలో నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ విషయం తెలిసిన నిర్మాణదారులు వారితో రాజీ కుదుర్చుకోవడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమంలో ఎక్కడ కూడా నా పాత్ర లేకుండా నాపై తప్పుడు కేసులు బనయించారని నాపై మోపిన తప్పుడు కేసు పై పూర్తిస్థాయిలో పోరాడుతానని నా ప్రతిష్టకు భంగం కలిగించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలనని పోలీస్ అధికారులు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని తెలిపారు.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. నవంబర్ 16. క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ వనస్థలిపురం లోని యం.ఈ రెడ్డి గార్డెన్ లో జరిగిన చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరదం శేఖర్ మేనల్లుడు వివాహ మహోత్సవానికి, పెద్ద అంబర్ పేట లోని విఆర్సి కన్వెన్షన్ లో జరిగిన నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ సోదరుడి కుమార్తె వివాహ మహోత్సవానికి, అలాగే చౌటుప్పల్ మండలం కోయలగూడెంలోని రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన నారాయణపురం మండలం, జనగాం ఆరెగూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు వంగూరి శంకర్ వివాహ మహోత్సవాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ - బీఎల్ఆర్



**మిర్యాలగూడ, నవంబర్16(క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ నియోజకవర్గంలో మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇళా త్రిపాఠి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), అదనపు కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పౌర సరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రోడ్లు..భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉదయం 9.30 గంటలకు హెలిప్యాడ్‌లో దిగనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా కాల్వపల్లి శివారుకు పయనం కానున్నారు. శెట్టిపాలెం నుంచి అవంతిపురం వరకు నిర్మించనున్న ఔటర్ రింగ్ రోడ్ పనులకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఈదులగూడ బైపాస్ సమీపంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా అన్నప్రసాదంలో మంత్రులు పాల్గొననున్నారు. చివరగా మధ్యాహ్నం 12.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరగనున్న మీడియా సమావేశంలో మంత్రులు పాల్గొంటారని అధికారులు తెలిపారు.



## కాలనీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడా గ్రామంలోనీ అరవింద్ నగర్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. అరవింద్ నగర్ కాలనీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి కలిసి కాలనీలో పర్యటిస్తూ పలు సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది. కాలనీలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించిన అనంతరం రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి సమస్యలు ఉన్నాయని వెంటనే ప్రజా ప్రభుత్వంలో ఈ సమస్యలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కెఎల్ఆర్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారియా నాయక్, క్రాంతి, నారాయణ రావ్ సురేష్, గోపాల్, అంజన్, కిరణ్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను తీర్చిన ఏజేఆర్




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ప్రజలు మంచినీటి కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.అనే విషయం తెలుసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వెంటనే తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది.దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు నాయకులు, కార్యకర్తలు,గ్రామప్రజలు యువకులు,ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కార్తీక మాస సమాధాన ఉత్సవాలలో భాగంగా ఫతేనగర్ డివిజన్ లోని శివాలయం దేవస్థానం లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆ మహా శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, టెంపుల్ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, సూరజ్ తివారి, రాజు ముదిరాజ్, క్రాంతి, రాము, నాగేష్, కిట్టు, ఎజాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్త్య బాబు నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించిన లలిత హాస్పిటల్

**శంకర్ పల్లి నవంబర్ 16:** శంకర్ పల్లి మండల పరిధిలోని మోకిల తాండ గ్రామంలో శంకర్ పల్లి లలిత హాస్పిటల్ వారు, గ్రామ యువ నాయకుడు వర్త్య బాబు నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.మండల పరిధిలోని మోకిలా తాండలో ఆదివారం నాడు వర్త్య బాబు నాయక్ ఆధ్వర్యంలోలలిత హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పరిచాడు. ఈ సందర్భంగా బాబు నాయక్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగానే ఆదివారం శంకర్ పల్లి లలిత హాస్పిటల్ తమ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించాలని,తెలపగ స్వచ్ఛందంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారని తెలిపారు.అందులో భాగంగా గ్రామస్తులు 102 మందికి గ్రామ ప్రజలకు వైద్యం అందించారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కాళ్ల నొప్పులు, వివిధ రక్త పరీక్షలు, మరియు బిపి మొదలగు పరీక్షలు ఉచితంగా వైద్యం చేయించుకున్నారు. రోగులకు మందు గోలీలు కూడా ఉచితంగా



అందించారు. ఈ కార్యక్రమంలో లలిత హాస్పిటల్ డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వినోద్, ప్రశాంత్, హాస్పిటల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా మోకలతాండకు విచ్చేసి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన లలిత హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

# కార్తీక మాస వన వనభోజన మహోత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** సామాజిక సేవా రంగాల్లో కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో గల గాజులరామారం, ప్రగతి నగర్ లో ఏర్పాటు చేసిన కమ్మ సంక్షేమ సంఘం వారి కార్తీక వనభోజన మహోత్సవాల్లో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలియజేస్తు రాష్ట్ర వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. కార్తీక మాస మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య ఐక్యతకు సోదర భావాల పెంపొందు తాయన్నారు. సామాజిక సేవా రంగాల్లో కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు. పూర్వం నుంచి సమాజ



శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్న, ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్న కమ్మ సంఘ%శీ% వారికి ప్రత్యేక అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి, కమ్మ సంఘాల పెద్దలు వర్గీని వాసు, మేడ శ్రీనివాసరావు, గద్దె గోపి, రాయల దీపక్, శీను, యలమంచిలి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- ఏసీపీలు రమేష్ కుమార్, వెంకటేష్
- టిఎస్ జెయు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

**హైదరాబాద్, నవంబర్ 16 ( క్రైమ్ మిర్రర్):** సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, హైదరాబాద్ సిసిఎస్ ఏసిపి సిహెచ్. వెంకటేష్ లు అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో నగరంలోని టీఎస్ జెయు రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సిసిఎస్ ఏసీపీ వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు నైతిక విలువలు పాటించాలని సూచించారు.నిజా నిజాలను పరిశీలించి, ధృవీకరించి వార్తలను ప్రచారం చేయడం ద్వారా మీడియా విశ్వాసాన్ని నిలబెడుతుందని ఆయన సూచించారు. నేటి వేగవంతమైన సమాచార యుగంలో ఫేక్ న్యూస్ ఒక పెద్ద సవాలుగా మారిందని, దీనిని ఎదుర్కొనేది కూడా జర్నలిస్టులే కావాలని అన్నారు. వార్తల వేగం కన్నా వాటి నిజస్వరూపం ముఖ్యమన్నారు. ఒక జర్నలిస్టులో ఉన్న శక్తి సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. కేసుల పరిశోధన, సామాజిక శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు అందించే సమాచార సహకారం అమూల్యమని అన్నారు. పోలీసులు, మీడియా రెండూ ప్రజల కోసం పని చేసే వ్యవస్థలన్నారు. ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వాసు, నేషనల్ జర్నలిస్టు యూనియన్ ఆఫ్ (ఇండియా) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, ఆంజనేయులు, ఎండి రియాజ్, మెరుగు విష్ణు మోహన్, చంద్రమౌళి, మహేందర్, కొప్పుల వెంకటేష్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శివాలయం బస్తీలో లో త్రాగునీరు పైపు లైన్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

- ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, నవంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** శివాలయం బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లవేళల కృషి చేస్తారని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల శివాలయం బస్తీ నివాసితుల గృహాల కింద నుండి వెళ్లిన పైప్ లైన్ 60 సంవత్సరాల కింద నిర్మించడంతో ఆ పైప్ లైన్లు మంచినీరు లీకేజ్ అవుతుందని స్థానిక గృహ నివాసతులు, బస్తీ వాసులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే ట్రాన్స్మిషన్ జిఎం రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి ఆదివారం పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అట్టి పనులను కాంట్రాక్టర్ తో కలిసి సమస్యను పరిశీలించి సమస్య పకడ్బందీగా మరమ్మత్తులు చేసి మళ్లీ సమస్య పునరావృతం కాకుండా చూడాలని గుత్తేదారకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శివాలయం బస్తీ ప్రెసిడెంట్ ఎర్ర నరసయ్య, కురుమయ్య, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నాం

- ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు




**కూకట్ పల్లి, నవంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం మండల పూజలు ప్రారంభమైన సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు నవంబర్ 16 నుంచి జనవరి 1 వరకు రోజు మధ్యాహ్నం అన్న సమారాధన (బిక్ష), సాయంత్రం పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి తెలిపారు. మొదటిరోజు అన్న సమారాధన కార్యక్రమంలో రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవలో పాల్గొనడం ఒక మహోన్నతమైన అదృష్టమని, మండల కాలంలో భక్తులకు అన్నసమారాధన, పడిపూజలు, సేవా కార్యక్రమాలు మరింత భక్తిహర్షాలను పంచుతాయని వారు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. పరిపూర్ణమైన భక్తి భావంతో స్వామి దర్శనం పొందాలని ఆశీర్వదించారు.